జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 20 | మే | 2025 • పేజీలు : 4

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు...

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నగరంలో సోమవారం జరిగిన తిరంగా ర్యాలీ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగపోయిన కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా సామజిక మాధ్యమాల్లో పుకార్లు, వదంతులు ప్రచారం చేస్తున్నారని ఇలాంటి అసత్య ఆరోపణలు ప్రజలేవరు నమ్మవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోమవారం ఖమ్మంలో బీజేపీ నిర్వహించిన తిరంగా ర్యాలీ సందర్భంగా, ఇతర సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు యువకులు జడ్పీ సెంటర్ నుండి ఖానాపురం

మిగతా 2 లో...





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో...


# వేగం పెంచాలి..

- అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షణ చేయాలి
- కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణంలో సాదకబాదకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలి, ఇసుక, మట్టి అందుతుందా అడిగి తెలుసుకున్నారు. సిమెంట్, స్టీల్ తదితర సామాగ్రి గ్రూప్ గా ఏర్పడి, ఒకేచోట కొంటె తక్కువ ధరకు దొరుకుతుందని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 20 మండలాల నుండి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలట్ గ్రామాల్లో 875 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు.మంజూరు ఇండ్లలో 568 ఇండ్లు పునాదుల స్థాయి, 442 బేస్మెంట్ పూర్తి, 70 ఇండ్లు రూఫ్ స్థాయి, 5 స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. 420 మందికి

మిగతా 2 లో...



# పౌరులకు మెరుగైన సేవలు అందించాలి

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పని నిర్వహణ సౌకర్యవంతంగా ఉండేందుకు, పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం కార్యాలయంలోని అన్ని విభాగాలను (సెక్షన్లను) ప్రత్యక్షంగా సందర్శించి సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రతి సెక్షన్ లో ఎవరు పని చేస్తున్నారు, ఏ గదిలో కూర్చొని విధులు నిర్వహిస్తున్నారు, అధికారుల కూర్చొనడం తగినదిగా ఉందా లేదా అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన చేశారు. ప్రజలకు అసౌకర్యంగా మారుతున్న విధానాలను గుర్తించి, తక్షణమే మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని అధికారులతో చర్చించారు. ప్రస్తుతం ఒకే సెక్షన్ కు చెందిన ఉద్యోగులు వేర్వేరు గదుల్లో, వేర్వేరు ప్రదేశాల్లో కూర్చోవడం వలన ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, ఒక్క పని కోసం పౌరులు చాలా గదులు తిరగాల్సిన పరిస్థితి

మిగతా 2 లో...

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట

మిగతా 2 లో...

- మే లో విచారణ పంటల కోసిన తరువాత పోల్యూషన్ ఎలా కనిపిస్తుంది...
- ఎవరి కోసం విచారణ అంటూ రైతులు అగ్రహం..
- నియంత్రణ మండలి వద్ద ఆత్మహత్యలు చేసుకుంటాం..
- అప్పలనరసింహా పురం ఫ్యాక్టరీ బాధిత రైతుల హెచ్చరిక..



# అలా వచ్చి... ఇలా వెళ్లారు...!

ఫిబ్రవరిలో ఫిర్యాదు...

**నేలకొండపల్లి, మే 19, ప్రజాజ్యోతి:** ఫ్యాక్టరీల వలన తమ పంటలు నష్టపోతున్నామని...మూగ జీవాల కు ప్రాణాలకు ఇబ్బందిగా మారుతుందని... రైతులు, కూలీలు పొలాలలో తిరగలేకపోతున్నామని బాధితులు కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ వచ్చిన

మిగతా 2 లో...

## అసత్య ప్రచారాలు నమ్మొద్దు...

(మొదటి పేజీ తరువాయి...)

హావేలీ వైపు మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్నారు. ఈ సమయంలో ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్ ర్యాలీ జరుగుతున్నందున కాసేపు ఆగాలని విజ్ఞప్తి చేశారు. దానికి యువకులు తాము అత్యవసరమైన పనితో వెళ్తున్నామని చెప్పి ట్రాఫిక్ కానిస్టేబుల్ తో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న కొంతమంది వ్యక్తులు ట్రాఫిక్ కానిస్టేబుల్ కు మద్దతుగా యువకులతో వాదనకు దిగారు. ఇది తోపులాటకు దారి తీసింది, సంఘటన జరిగిన వెంటనే ర్యాలీ లో బందోబస్తులో ఉన్న పోలీస్‌లు అక్కడికి చేరుకొని ఇద్దరు యువకులను మరియు ఈ సంఘటనలో పాల్గొన్న బీజేపీ సభ్యులను ఖమ్మం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. దీనికి సంబంధించి రెండు గ్రూపులపై ఖమ్మం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో రెండు వేర్వేరు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. రెండు గ్రూపులకూ కూడా శాంతి భద్రతల, సమన్వయం పాటించాలని కోరారు.

## పౌరులకు మెరుగైన సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పడుతోందని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, సంబంధిత సెక్షన్ కు చెందిన అధికారులందరూ ఒకే గదిలో లేదా ఒకే ప్రాంగణంలో ఉండేలా గదుల కేటాయింపు నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి సెక్షన్ కు ప్రత్యేకంగా గది కేటాయింపు ఆ సెక్షన్ కు సంబంధించిన ఉద్యోగులంతా అదే గదిలో లేదా పరిసరాల్లో కూర్చోవాలి. ఇప్పటికే వేరే గదుల్లో కూర్చొన్న ఉద్యోగులు తక్షణమే కమిషనర్ కేటాయించిన గదులలోకి వెళ్లాలి. పౌర సేవలలో జాప్యం లేకుండా, అవసరమైన సమాచారం కోసం ప్రజలు ఒకే చోటికి వెళ్లగలిగేలా ఏర్పాట్లు చేయాలి. కమిషనర్ స్పష్టం చేసినట్టు, పౌరుల సౌలభ్యం ముఖ్యమైనది. విభాగాల మధ్య సమన్వయం మెరుగవ్వాలని, ఉద్యోగులందరూ తమ తమ బాధ్యతలు ఒకే ప్రాంగణంలో నిర్వహించటం వల్ల పౌరులకు వేగంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల, ఈ ఆదేశాల మేరకు అన్ని సెక్షన్లలో ఉన్న సంబంధిత అధికారులు తక్షణమే గదులు మార్చుకొని, విధులు నిర్వహించాల్సిందిగా కమిషనర్ స్పష్టమైన సూచనలు చేశారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

చెల్లింపులు చేసినట్లు కలెక్టర్ అన్నారు. పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలోజమచేస్తామని కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా డబ్బు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. చిన్నగోపతి గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 43 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. 5 ఇండ్లు రూఫ్ స్థాయి, 10 ఇండ్లు లేంటల్ స్థాయి, మిగతావి బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఇంచార్జ్ తహసీల్దార్ రాము, హౌజింగ్ డిఇపి. సాయిరాం రెడ్డి, ఏఇ ఉమామహేశ్వర రావు, చిన్నగోపతి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అధికారులు, పాల్గొన్నారు.

# అలా వచ్చి.... ఇలా వెళ్లారు....!

(మొదటి పేజీ తరువాయి...)



అధికారులు ఇలా వచ్చి..ఆలా వెళ్లారని రైతులు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో ఉన్న ఓ ఐరన్, మరో కెమికల్ ఫ్యాక్టరీ వలన ఆ పరిసర ప్రాంతాలలోని పంటలు దుమ్ము, దూళి, పొగ, నీటి కాలుష్యం తో పంటలే కాక.. పశువులు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. బాధిత రైతులు ఫ్రిబవరి 3 న చెన్నై, హైద్రాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి కి ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పంటలపై పడ్డ దుమ్ము, దూళి తో అధ్వానంగా ఉన్నాయి. కానీ ఆ సమయంలో రాకుండా పంటలు అన్ని కోసిన తరువాత కాలుష్య నియంత్రణ మండలి టాస్క్ ఫోర్స్ సభ్యులు శ్రీధర్, గోపాల్, కొత్తగూడెం కాలుష్య నియంత్రణ మండలి ఏఈ అజయ్ లు సోమవారం క్షేత్ర స్థాయి లో విచారణ కు వచ్చారు. అది కూడ ఇలా వచ్చి...ఆలా వెళ్లారని రైతులు భగ్గుమన్నారు. పంటలు ఉన్న సమయంలో వస్తే...రైతుల ఇబ్బందులు, బాధలు కనిపించేవి. కానీ అధికారులు అక్కడ ఏమీ లేని సమయంలో వచ్చి ఏమీ విచారణ చేస్తారని మండిపడ్డారు. విచారణ లో ఏమీ లేదని వ్రాయటానికే వచ్చారా అని నిలదీశారు. కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు విచారణ ఎవరికి ప్రయోజనం చేకూరుతుందని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడారు... తాము గతంలో కూడ పంటలకు జరిగే నష్టం ను ఆధారాలతో సహా అందించామని..కానీ నేటి వరకు న్యాయం జరగలేదని అన్నారు. వెంటనే ఫ్యాక్టరీల పై తగిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరగకపోతే కాలుష్య నియంత్రణ మండలి వద్ద పురుగుల మందు తాగి బాధిత రైతులంతా ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. తమ గోడు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఎలగాల మీరయ్య, జిడుగు లక్ష్మినారాయణ, బీ. భాస్కర్, వెనికె చేసుకుంటామని హెచ్చరించారు. తమ గోడు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ఎలగాల మీరయ్య, జిడుగు లక్ష్మినారాయణ, బీ. భాస్కర్, వెనికె రామారావు, వై.పిచ్చయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామంలో వికసించిన మే పుష్పం



**కల్లూరు, మే19 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లింగాల గ్రామంలో వేము మోహన్ బాబు–రాజకుమారి దంపతుల ఇంటి అవర్ణంలో ప్రతి మే నెల లో ఈ పుష్పం వికసిస్తుందని తెలిపారు. ఫుట్ బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ చూడ్డానికి ఎర్రని బంతిలా, ఆకట్టుకొనేలా ఉంటుంది. దినినే స్థానికంగా భారతదేశంలో మే పుష్పం అంటారు. ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే మే నెలల్లో పూస్తుంది కనుకనే దీనిని మే పుష్పం అంటారు. ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క. ఒక్క సారి నేల లో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూనే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది. మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు ఇరవై రోజులు పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండడుగుల ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలం అంతా పచ్చని వెడల్పాటి ఆకులతో అలరిస్తుంది. అందుకే దీనిని ల్యాండ్ స్కేపుల్లో అంచులకు వాడతారు. దీనిని బొకేల్లో వాడరు. కానీ కట్ ఫ్లవర్ మాదిరిగా ఫ్లవర్ వాజ్ లో పెట్టుకోవడానికి చాలా బాగుంటుంది. కాకపోతే ఒక దుంపకి ఒక పువ్వే పూస్తుంది. ఎక్కువ పూలు కావాలంటే అన్ని దుంపలు నాటుకోవాల్సిందే. దీనికుండే మరో ప్రత్యేకత మన ఇంట్లో దుంపలు ఎంత పాతవయితే పువ్వు పరిమాణం పెరుగుతూ వస్తుంది. అంటే మొదటి ఏడాది చిన్న బంతిలా పూస్తే రెండు మూడేళ్ల తర్వాత పెద్ద పెద్ద పూలతో వికసిస్తుంది. ఏటికేడాది దీని పరిమాణం పెరుగుతుంది. ఇసుక నేలల్లో బాగా పెరుగుతుంది. రోజులో ఎండ నాలుగు గంటలు పాటు ఉండాలి. కట్ ఫ్లవర్ గా అలంకరించుకొంటే పొడవాటి ఫ్లవర్ వాజులని వాడాలి అని తెలిపారు.

# మేము సైతం మీ సహాయకులుగా..!

- మా బ్రతుకులు మారుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్
- స్ఫూర్తిని పొందాం.. సహాయం అందిస్తాం
- ఆత్మీయ కలయికలో ఎమోషనల్ స్పీచ్ తో తల్లిదండ్రులు విద్యార్థులు







**కల్లూరు మే 19 (ప్రజాజ్యోతి):** ఉండడం వేరు ఇవ్వడం వేరు. ఉన్నదాన్ని నలుగురికి పంచడం వేరు. మానవత్వంతో స్పందించి పంచిన సొమ్ము పదిమందికి ఉపయోగపడితే సహాయం పొందిన వారు మరో పదిమందికి ఉపయోగపడి స్ఫూర్తి దాయకంగా నిలబడితే అప్పుడే కదా..! సహాయం చేసిన వాళ్ళకి అసలైన సంతృప్తి. తాము చేసిన సహాయం వృధా కాలేదని ఆనందపడేది. ఇదేదో సినిమాలోని కథలా అనుకుంటే పొరపాటే. తాము లబ్ధి పొందామని, స్ఫూర్తి ఫౌండేషన్ మా జీవితాలను మారుస్తుందని, మా బ్రతుకులు మారితే మేము సైతం స్ఫూర్తి ఫౌండేషన్ సహాయకులుగా పనిచేస్తూ మా వంతు సహాయంగా మరో పదిమందికి ఉపయోగపడతామని మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ కలియక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీ వ్యాల్, ఎన్ఆర్ఐ తేజస్విని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కడియాల శివప్రసాద్ పాల్గొన్న సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా లబ్ధి పొందిన తల్లిదండ్రులు, విద్యార్థులు ఎమోషనల్ స్పీచ్ తో చెప్పిన మాటలవి. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎవరైతే లబ్ధి పొందారో ప్రతి ఒక్కరూ సహాయ గుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఎదుటివారికి గౌరవాన్ని ఇస్తే తిరిగి అదే గౌరవం మనకు దక్కుతుందని అన్నారు. మన సంస్థ ద్వారా ఇప్పటికీ 35 మందికి 40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. 14 మంది మెడిసిన్ విద్యార్థులకు, వెటర్నరీ ఇద్దరికీ, డెంటల్ ఒక్కరికి, హోమియోపతి ఒకరికి, ఐఐటి 1, ఎన్ ఐ టి 1, ఆరుగురు బీటెక్ విద్యార్థులకు, నర్సింగ్ 5, ఫార్మసీ మూడు, పీజీ విద్యార్థిని కి అందించినట్లు తెలిపారు. లబ్ధి పొందిన విద్యార్థులు మేము నిరుపేద విద్యార్థికి విద్య పూర్తి చేసేంతవరకు చేయూతనందిస్తామని పౌండేషన్ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ,ఎంపీ ఓ రంజిత్ సింగ్, ఈవో నందిసెట్టి నాగేశ్వరరావు, కొత్తగూడెం సింగరేణి ఉద్యోగిని వేము సులోచన, స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కారమయ్యేలా చూడాలని

- **మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కార్యా లయంలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పదరఖాస్తుదారుతో మాట్లాడారు. వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో తెలుసుకుని సంబంధిత విభాగాలకు ఆ సమస్యలను అప్పగించారు.కమిషనర్ అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు వెంట నే పరిశీలించాలి. ముఖ్యంగా రెవెన్యూ సం బంధిత అంశాలు తక్షణమే పరిష్కరించగలిగినవి అయితే, ఇప్పుడే పరి ష్కా రం చూపించాలి. శానిటేషన్‌కు సం బంధించిన అర్జీలు వచ్చినపుడు అవి పరిష్కరించిన తరువాత సమస్య పరిష్కరమైన ఫోటోలు తీసి వాటిని నేరు గా నాకు పంపించాలి," అని స్పష్టంగా ఆదేశించారు.వచ్చిన ప్రతి అర్జీ సమర్థవంతంగా పరిష్కారమయ్యే లా చూ డాలని, ఈ ప్రజావాణి ప్రజలకు సేవ లు అందించ డమే ప్రాధాన్యమని కమి షనర్ అన్నారు. సమస్యల పరిష్కా రం లో ఆలస్యం జరిగేలా లేకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబం ధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచ నలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమ స్యలు నేరుగా గుర్తించి, అవి పరిష్కారానికి దారితీ సేలా చేయ డం ద్వారా ఖమ్మం నగరపాలక సంస్థ పౌరులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**పెనుబల్లి, మే 19, (ప్రజాజ్యోతి):** అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వీఎం బంజర్ రింగ్ సెంటర్లో సుందరయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి రిటైర్డ్ జడ్జి దేవ మందిరం పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ సుందరయ్య తన శ్వాస ఉన్నంతవరకు పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బుడ్డయ్య, తడికమళ్ళ చిరంజీవి, కండి సత్యం, తాండ్రరాజేశ్వరరావు, చిట్టి మోదుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగర దృశ్యాన్ని ఆకర్షణయంగా తీర్చిదిద్దాలి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక నగరపాలక సంస్థ, ఖమ్మం సిటీ బ్యూటిఫికేషన్ (నగర సౌందర్య పరచే) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని రహదారుల మధ్య ఉన్న డివైడర్లలో వివిధ రకాల సుందరమైన పూల మొక్కలను నాటించడం జరిగింది . దీనివల్ల నగరానికి ఒక కొత్త రూపు దిద్దుకుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు, ప్రజల్లో గ్రీన్ జీవన విధానంపై అవగాహన పెరుగుతోంది. ప్రతిరోజూ ఈ మొక్కలకు వీడింగ్ (కంచెను తొలగించడం) మరియు వాటరింగ్ (నీరందించడం) వంటి నిత్య నిర్వహణ చర్యలు చేపడుతున్నారు. వాటిని రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ, మొక్కల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. పర్యావరణం అనుకూలంగా ఉండేలా మరియు నగర దృశ్యాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ కృషి ద్వారా ఖమ్మం నగరాన్ని పచ్చదనంతో మెరిపించాలనే లక్ష్యంతో, నగరపాలక సంస్థ నిరంతరం శ్రమిస్తోంది.

# రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి

- **తల్లాడ వ్యవసాయ అధికారి తాజుద్దీన్**



**తల్లాడ, మే 19 (ప్రజా జ్యోతి) :** రైతులకు విత్తనాల కొనుగోలు సూచనలు వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలోబిరైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని తల్లాడ మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్‌సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లైసెన్స్ గల డీలర్స్ వద్ద నుంచేకొనుగోలు చేయాలి.వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్స్ వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి. బిల్లు తీసుకోవడం తప్పనిసరి విత్తనాలు కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోండి.బిల్లుపై డీలర్, రైతు సంతకాలు ఉండాలి.బిల్లు (రశీదును భద్రపరుచుకోండిబిల్లు(రశీదు) ను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్ర పరచుకోండిఅవసరమైనప్పుడు ఇది ఆధారంగా ఉపయోగ పడుతుంది. నాణ్యమైన రకాలను మాత్రమే ఎంచుకోండి స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోండి. లైసెన్స్ లేని వ్యాపారుల నుండి కొనవద్దు గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వండి.ఇలా కొనుగోలు చేయడం ద్వారా మోసపోవచ్చున్నారు.బి. టీ III పత్తి విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండండి.గడ్డి మందు తట్టుకొనే రకాలు అంటూ బి. టీ III విత్తనాలు అమ్ముతున్నారని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వండి.ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు.తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరంగా బాధ్యత వహించ వలసి ఉంటుంది.అడ్వాన్సులు వసూలు చేస్తే సమాచారం ఇవ్వండి ఎవరైనా డబ్బు అడ్వాన్స్ గాతీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియ చేయండి.రైతులు గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే అధీకృత డీలర్ల వద్ద నుండి బిల్లు(రశీదు)తీసుకొని కొనుగోలు చేయాలని కోరారు.

# విద్యుత్ సమస్యలపై పరిష్కారం

- **జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ప్రతి సోమవారం " విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి స్పష్టం చేశారు . విద్యుత్ వినియోగదారులందరికి మరింత చేరువై వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా "విద్యుత్ ప్రజావాణి" కార్యక్రమం చేపట్టామని వినియోగదారుల ఫిర్యాదులను తీసుకొని వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు . 2024 జూన్ 17 న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు . ఇప్పటి వరకు " విద్యుత్ ప్రజావాణి" లో 201 ఫిర్యాదులు రాగా, 195 పరిష్కరించామని తెలిపారు . వినియోగదారుల విద్యుత్ సమస్యలు ప్రధానంగా విద్యుత్ బిల్లుల సమస్యలు , మీటర్ల సమస్యలు , విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు , క్యాటగిరి మార్పు , పేరు మార్పు ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు తదితర విద్యుత్ ఫిర్యాదుల సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరించడానికి దోహద పడుతుందని తెలిపారు . అలాగే వారితో సత్ సంబంధాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు . సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో , సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు . డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్ లలో "ప్రతి సోమవారం "ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు మరియు సర్కిల్ ఆఫీస్ లో అదే రోజు సమయం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు . విద్యుత్ ప్రజా వాణి కార్యక్రమన్ని పటిష్ట పరిచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి విద్యుత్ వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ."విద్యుత్ ప్రజావాణి" వినియోగదారులకు మరింత చేరువలో అయ్యి వారితో మమేకమై ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని వివరించారు .

# దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి

- **కలెక్టర్ ను కలిసిన టీడీజేఏసీ బృందం**

**నేలకొండపల్లి, మే 19 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను తెలంగాణ దివ్యాంగుల జేఏసీ బృందం కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టీడీజేఏసీ బృందం కలిసి దివ్యాంగుల పరిస్థితి ని వివరించారు. వివిధ సమస్యలను వివరిస్తూ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య మాట్లాడారు...ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రతీ గ్రామంలో 5 శాతం ఇళ్ల ను కేటాయించాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో కూడ ఐదు శాతం మంజూరు చేయాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. మంగాపురంతండా లో తేజావత్ వెంకటేశ్వర్లు ఆయన భార్య కూడ ఇరువురు దివ్యాంగులే అన్నారు. కానీ వారికి ఇంటిని మంజూరు చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ న్యాయం చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రామకృష్ణ, బ్రహ్మయ్య, వెంకట్, గోపిరాజ్, రేణుక' తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత నందించిన షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి , మే 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని భరత నగర్ కాలనీ కి చెందిన వేమూరి వెంకన్న గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఆయన దశదిన కార్యక్రమ నిమిత్తం సింగరేణి గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్, జిల్లా మైనార్టీ సేల్ అధ్యక్షులు ఎస్కే గౌసిద్దీన్ సోమవారం 5000 రూపాయలు, 50 కిలోల బియ్యంను బాధిత కుటుంబానికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరి వెంకన్న మృతి చెందడం చాలా బాధాకరం,ఆ కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, షేక్ అబ్దుల్వాయిబ్, గంగరబోయిన సత్యం, బొందల నాగమణి, మణికొండ నాగేశ్వరరావు, వినయ్, చెవుల అనిల్ కుమార్, ఉదయ్ నరేష్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో 17శాల్తీలు జీవాలు మృతి, మహిళకు తీవ్రగాయాలు



**కారేపల్లి, మే 19, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం పరిధిలోని పాటిమీది గుంపు సమీపంలో సోమవారం సాయంత్రం పిడుగు పడింది. ఈ పిడుగుపాటుకు అక్కడి ఉన్న గొర్రెలు, మేకలు మృతి చెందగా గొర్రెల కాపరికి తీవ్రగాయాలైనాయి. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెంకు చెందిన మద్దెల లక్ష్మి తమ గొర్రెలు, మేకలను పాటిమీది గుంపు సమీపంలో మేపటానికి వెళ్లింది. సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావటంతో జీవాలు చెట్టు క్రిందకు చేరాయి. ఈక్రమంలో చెట్టు సమీపంలో పిడుగు పడటంతో చెట్టుక్రింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక కుక్క మృతి చెందాయి. గొర్రెల కాపరైన మద్దెల లక్ష్మి సృహ తప్పి పడిపోయింది. చుట్టుపక్కల వారు చూచి గ్రామస్తులకు కబురు చేయగా వారు వచ్చి లక్ష్మిని మెరుగైన వైద్య నిమిత్తం ఖమ్మం అసుపత్రికి తరలించారు. పిడుగు పాటుతో సుమారు రూ.2లక్షల విలువైన జీవాలు మృ తి చెందాయని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# మెగా సమ్మర్ డాన్స్ క్యాంప్ ప్రారంభించిన ఎస్ ఐ. హరిత

**కల్లూరు మే 19(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని మధిర రోడ్డు కొల్లిపోరు సుబ్బారావు బిల్డింగ్ నందు సోమవారం మెగా సమ్మర్ డాన్స్ క్యాంపు ను స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.హరిత ప్రారంభించారు. సమ్మర్ డాన్స్ క్యాంపుకు డి పి ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ సహకారంతో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలంగాణ డాన్స్ అసోసియేషన్ కల్లూరు మండల అధ్యక్షులు సంగెపు గోపి,డ్యాన్స్ మాస్టర్ నల్లగట్ల రామకృష్ణ తెలిపారు.డాన్స్ క్యాంపులో సెమీ క్లాసికల్,వెస్ట్ర న్ గాబా( కోలాటం), ఫోక్ ,రాప్ మొదలగు నృత్యాలు నేర్పించబడతాయని ఈ అవకాశాన్ని మండల పరిధిలోని విద్యార్థులు,డ్యాన్సు మీద ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్యాంపు చివరి రోజు ప్రోగ్రాం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జీవన్ కుమార్,మాజీ ఎంపీటీసీ ఖమ్మంపాటి పుల్లారావు,రిటైడ్ ఆర్టీసీ డ్రైవర్ యంగల వెంకటేశ్వర్లు,విశ్రాంత పంచాయతీ సెక్రెటరీ ఖమ్మంపాటి నాగేశ్వరరావు,కళ్యాణ్ కిషోర్, అద్దంకి అనిల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ సాగు పంటల ఆర్గానిక్ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఖమ్మంలో సహజ సిద్ధమైన ఉత్పత్తుల హెల్త్ మార్కెట్ ఏర్పాటు
- రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునేలా ఏర్పాట్లు
- అర్గానిక్ ఉత్పత్తులు అమ్మే వారికి, కొనుగోలు దారులకు లాభం వచ్చే విధంగా చర్యలు
- వీడియోస్ కాలనీ సమీకృత మార్కెట్ లో ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ను పరిశీలించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్, వీడియోస్ కాలనీ లోని సమీకృత మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరుపయోగంగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెట్ గా ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సహజ సిద్ధంగా పండించే పండ్లు, బియ్యం, పలు రకాలైన ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ కు ఆకర్షణీయమైన రంగులు వేయాలని, రైతులకు స్టాల్స్ కేటాయించాలని, వివిధ రకాల సూచనలు చేస్తూ వారం, పది రోజులలోపు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రసాయనాల వాడకాల ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, దళారులు లేకుండా రైతులు నేరుగా అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, ఇప్పుడు ఉన్న కాలంలో మాత్రం మన ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాడమని అన్నారు.

అర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, సరైన వేదిక కోసం ఖమ్మం జిల్లాలో వారం, పది రోజులలోపు ఆర్గానిక్ ఉత్పత్తులతో హెల్త్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిప ల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, మార్కెట్ కార్యదర్శి శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుందరయ్య వర్ధంతి సభ

- భావితరాలకు ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య
- గుండెబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి, మే19, ప్రజా జ్యోతి :** నీతికి,నిజాయితీకి, నిరాడంబరతకు, సిద్ధాంత స్వచ్ఛతకు,కమ్యూనిస్టులకు దీపపు శిఖ, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ దక్షుడు, మార్క్సిస్టు సిద్ధాంత వేత్త, ప్రజా ఉద్యమాల రథసారధి భావితరాలకు స్ఫూర్తి ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోగల భాగం రామ నరసయ్య భవనంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథసారధి, భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించిన నేత,అతివాద, మితవాద ధోరణులు కమ్యూనిస్టు పార్టీలో ప్రబలినప్పుడు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారతదేశంలో సమున్నతంగా నిలబెట్టిన విజ్ఞాన వేత్త, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బాంచన్ దొర అన్న బక్కోడి చేత బందుకులు పట్టించి భూస్వాములు, రజాకార్లు, నిజాం సైన్యాన్ని పరిగెత్తించిన విప్లవ యోధుడు అని, విశాలాంధ్రలో ప్రజారాజ్యం ఎలా నిర్మించాలో పాలకులకు పరిపాలన విధానాన్ని నేర్పిన ప్రతిపక్ష నేతగా, ప్రజలు పదవులు ఇస్తే ఆ పదవులను ప్రజలకి ఎలా పని చేయాలో చూపిం చిన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శమని, వేల వ్యక్తిత్వ వికాస పుస్తకాల సారం సుందరయ్య అని, రాజకీయాలంటే సంపాదన కోసం కాదు ప్రజా సేవకని నిరూపించిన నేతగా నాటి, నేటి భవిష్యత్తు తరాలకు మానవ విలువలు రాజకీయ విలువలను పోగేసిన విజ్ఞాన ఘని సుందరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం పాటుపడడమే పుచ్చలపల్లి సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియా డారు. ఈ సభలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి, తలారి దేవి ప్రకాష్, పార్టీ శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ,పాసిన్ని నాగేశ్వరరావు, లాలు, చల్ల మల్లమ్మ,శ్రీను, రాచర్ల రణధీర్,శ్రీకాంత్, మున్నా,కరపటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలంలో పెన్సింగ్ ధ్వంసం రాతి మొగరాళ్ల ను పగలగొట్టిన వైనం





**నేలకొండపల్లి, మే 19 ప్రజా జ్యోతి :** రైతు పొలం కు వేసిన పెన్సింగ్ ను ధ్వంసం చేయటంతో పాటు...పాతిన రాతి మొగరాళ్ల ను విరగగొట్టిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ రాధాకృష్ణమూర్తి అనే రైతుకు చెందిన పొలంకు వేసిన పెన్సింగ్ ను పాతిన మొగరాళ్ల ను గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారని బాధితుడు తెలిపారు. ఇది ఇలా ఉండగా తాము గ్రామంలో ధాన్యం వ్యాపారం, ఫెర్టిలైజర్స్ దుకాణం ను నిర్వహిస్తున్నానని.. తన పై కక్ష పెంచుకుని ఇలా చేసి ఉంటారని బాధితుడు వాపోయారు. భవిష్యత్ తో నాపై కూడ దాడి చేస్తారని అనుమానంగా ఉందని... సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.